నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శనివారం 4 మే 2024 www.navatelangana.com

మంచు కొండల్లో అన్నదానం చేయడం మహాభాగ్యం

- ఎమ్మెల్యే హరీష్ రావు
- కేదార్నాథ్ కు సరుకులతో వెళ్తున్న లారీకి జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సిద్దిపేట



కేదార్నాథ్ వెళ్లే భక్తుల కోసం మంచు కొండల్లో తెలంగాణ రుచులతో భోజనాలు పెట్టడం మహాభాగ్యమని, సిద్దిపేట ప్రజలకు దక్కడం అదృష్టమని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. కేదారినాథ్‌కు వెళ్లే సరుకులతో కూడిన లారీలను శరభేశ్వర ఆలయం వద్ద ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు కేదారినాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శివ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అమర్నాథ్ యాత్రకు, కేదార్నాథ్ యాత్రికులకు అన్నదానం చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, కేదారినాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు చీకోటి మధుసూదన్, నాయకులు, సభ్యులు రాజనర్సు, గంప శ్రీనివాస్, అంజయ్య, మంకాల నవీన్, ఐతరత్నాకర్, పాల్గొన్నారు.

గాలి అనిల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కులలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో కూలీల వద్దకు వెళ్లి ఆయన ప్రచారం నిర్వహించారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీ దత్తు నాయకులు సురేష్ గౌడ్ మాణిక్ రెడ్డి రాజు గౌడ్ తుకారాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు...
ఈసీ సంసిద్ధం

- జహీరాబాద్‌లో 1640755...
- మెదక్‌లో 1812858 మంది ఓటర్లు
- మే 3 నుంచి 8 వరకు హోం, పోస్టల్ ఓటింగ్
- మెదక్‌లో 44 మంది అభ్యర్థులు ...మూడు బ్యాలెట్ యూనిట్లు
- చెక్‌పోస్టుల్లో తనిఖీలు...సమస్యాత్మక కేంద్రాల్లో నిఘా
- పోలింగ్, కౌంటింగ్‌కు ఏర్పాట్లు...నిరంతర సమీక్షలు





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా సాగేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. మెదక్ లోక్‌సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్‌రాజ్, జహీరాబాద్ లోక్‌సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరు ఆధ్వర్యంలో ఎన్నికల ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరిగిపోయాయి. హోం, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇప్పటికే ఓటర్ల జాబితాల ఆధారంగా ఓటర్లకు పోల్ స్లిప్స్ పంపిణీ చేశారు. పోలింగ్ కేంద్రాల్ని గుర్తించి సదుపాయాలు కల్పించారు. అభ్యర్థులను బట్టి బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్స్‌ను రడీగా ఉంచారు. మరో పక్క ఎన్నికల సిబ్బంది, అధికారులకు వివిధ దశల్లో శిక్షణ కొనసాగుతుంది. కేంద్ర, రాష్ట్ర స్థాయి ఎన్నికల పరిశీలకులు, జిల్లా స్థాయిలో వివిధ కమిటీల బృందాలు ఎన్నికల పనిలో నిమగ్నమయ్యాయి. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు జరిగిపోయాయి.

మెదక్‌లో 18.12...జహీరాబాద్‌లో 16.40 లక్షల ఓటర్లు

మెదక్ పార్లమెంట్ నియోకజవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి 1812858 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 895777 మంది, మహిళలు 916876 మంది, ఇతరులు 205 మంది ఉన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1640755 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 801563 మంది, మహిళలు 839133 మంది, ఇతరులు 59 మంది ఉన్నారు. వీరంతా మే 13న పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేసేలా అవగహనా కార్యక్రమాలు నిర్వహించారు. 80 ఏళ్ల పైబడిన, నడవలేని వికలాంగులకు హోం ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. సర్వీస్ ఓటర్లకు కూడా పోస్టల్ బ్యాలెట్ ఇచ్చి ఓట్లు వేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేశారు.



క్లీన్ అబ్జర్వేషన్స్

ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు రాష్ట్ర, కేంద్ర పరిశీలకులు వచ్చారు. ఎఫ్ఎస్‌టీ (ఫ్లయింగ్ సర్వేలియన్స్ టీమ్స్), ఎస్-ఎస్‌టీ (స్టాటస్టిక్ సర్వేలియన్స్ టీమ్స్), వీఎస్‌టీ (వీడియో సర్వేలియన్స్ టీమ్స్), వీవీటీ (వీడియో వ్యూవింగ్ టీమ్స్) ఎకౌంట్స్ టీమ్స్, వీడియో రికార్డింగ్ టీమ్స్ ఇలా వివిధ రకాల కమిటీలను నియమించారు. వీరంతా తమ తమ పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రతి కమిటీ తమకు అప్పజెప్పిన పనిలో క్లీన్ అబ్జర్వేషన్స్ చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఏలాంటి లోపాలకు తావు లేకుండా ఉండేందుకు పటిష్టమైన పరిశీలనా బృందాలు రెండు నియోజకవర్గాల్లో పనిచేస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ప్రచారాలు, పార్టీల సభలు, కామెంట్స్, ఖర్చుల వివరాల్ని సేకరించేందుకు నిఘా కొనసాగుతుంది. మైక్రో అబ్జర్వర్లు, సెక్టర్ అబ్జర్వర్లు పని చేస్తున్నారు. ఇప్పటికే మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తించిన ఈసీఐ ఆయన్ను 48 గంటల పాటు ప్రచారం చేయొద్దంటూ నిషేదం ప్రకటించింది.

షురూ అయిన హోం, పోస్టల్ ఓటింగ్

రెండు నియోజకవర్గాల్లోనూ ఈ నెల 3 నుంచి 5 వరకు 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, నడవలేని వికలాంగులకు ఇంటి వద్దే ఓటు వేసేందుకు ఈసీ అవకాశం ఇచ్చింది. ఇప్పటికే చాలా మంది ఓట్లు వేస్తున్నారు. వీరితో ఓట్లు వేయించేందుకు మెదక్‌లో నియోజకవర్గాల్లో 744 మంది హోం, 14 వేల మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేయనున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోనూ 13 వేల మంది వరకు రెండు రకాల ఓట్లు వేయనున్నారు. వివిద శాఖల్లో సర్వీస్‌లు అందిస్తున్న ఉద్యోగులు, మీడియా వాళ్లకు కూడా పోస్టల్ బ్యాలెట్ ఇచ్చారు. వికలాంగుల కోసం సాక్ష్యం యాప్‌ను పెట్టారు.

రోజూ సమీక్షలతో మరింత అప్రమత్తం

ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల అధికారి వికాసరాజ్ తరచూ సమీక్షిస్తున్నారు. మెదక్, జహీరాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సైతం రోజూ సమీక్ష చేస్తున్నారు. రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక కేంద్రాలు, ఓటర్లకు సదుపాయాల కల్పన, ఓటరు స్లిప్స్ పంపిణీ, ఎపిక్ కార్డుల వివరాలు, సీ-విజిల్, 1950 పిర్యాదులు, సెక్టర్, రూట్ అధికారుల పని, సిబ్బంది శిక్షణ, ఈవీఎంలు, వీవీ ప్యాట్స్, బ్యాలెట్ యూనిట్లు, వెబ్‌కాస్టింగ్, ఎంసీఎంసీలో పిర్యాదులు, చెక్‌పోస్టులు, తనిఖీలు, నగదు, నగల సీజ్, పోలీస్ బందోబస్తు, కౌంటింగ్ కేంద్రంలో సదుపాయాలు, ఏర్పాట్లు, పోలింగ్ రోజున మాక్‌పోలింగ్, మహిళలు, వికలాంగులు, యువలకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ప్రత్యమ్నాయంగా అదనపు ఈవీఎంల ఏర్పాటు వంటి విషయాలపై రోజూ ఆర్ఓ, ఎఆర్ఓల స్థాయిలో సమీక్ష చేస్తున్నారు. ఎక్కడెక్కడ గ్యాప్స్ ఉన్నాయో వాటిని వెంటనే పూర్తి చేస్తున్నారు. నిర్లక్షంగా ఉన్న వాళ్లపై చర్యలు తీసుకుంటున్నారు. మెదక్‌లో 44 మంది, జహీరాబాద్‌లో 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మెదక్‌లో అధిక మంది ఉన్నందున పోలింగ్ కేంద్రంలో మూడు బ్యాలెట్ యూనిట్లను ఏర్పటు చేస్తున్నారు. దీంతో అదనంగా 1100 బ్యాలెట్ యూనిట్లను సమకూర్చారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు, నిఘా

జహీరాబాద్, మెదక్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సదుపాయాలు కల్పిస్తున్నారు. వికలాంగులు, వృద్ధుల కోసం రవాణా సదుపాయం కోసం వీల్ చైర్స్, ర్యాంప్, అందరికీ మంచినీళ్లు, నీడ కోసం టెంట్, కరెంట్ సదుపాయం కల్పిస్తున్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల్ని ఏర్పాటు చేస్తారు. ప్రతిదీ కంట్రోల్ రూంలో ఎన్నికల అధికారులు పరిశీలించేందుకు అనుసంధానం చేశారు. మాక్‌పోలింగ్‌ను మే 13న ఉదయం 5.30 గంటలకే ఏజెంట్ల సమక్షంలో చేయాలి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈసీ గంట సమయం పెంచడంతో పోలింగ్ పెరిగే ఛాన్స్ ఉంది.

మైనర్ బాలికపై అత్యాచారం..?

నవతెలంగాణ - రామాయంపేట

మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలిసింది. రామాయంపేట మండల పరిధిలో మార్చి 29న ఓ మైనర్ బాలికపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారం చేసినట్లు చర్చ జరుగుతుండగా, నెలరోజుల తర్వాత పోలీసుల దృష్టికి రావడంతో విచారణ జరుపుతున్నారు. బాధితురాలు భయంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదని తెలుస్తుంది. ఇద్దరు నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు నవతెలంగాణ దృష్టికి వచ్చింది.

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ -వెల్దుర్తి



మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ గ్రామ శివారులో హల్ది వాగు నుంచి అక్రమంగా మూడు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం ఎస్సై నవత గౌడ్ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు కానిస్టేబుల్ మాణిక్యం సత్యం మూడు ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్సై నవత గౌడ్ తెలిపారు. నిందితులపై చట్టరిత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అభివృద్ధా కావాలా? విధ్వంసం కావాలా..?

- అక్కన్నపేట కార్నర్ మీటింగ్‌లో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్
- ఈ ఎన్నిక తెలంగాణ తలరాతను మార్చేది : మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-అక్కన్నపేట



తెలంగాణలో అభివృద్ధి కావాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, విధ్వంసం కావాలనుకుంటే బీజేపీని ఆదరించాలని కరీంనగర్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇందులో ఫ్రీ బస్సు తప్ప, ఇంకా ఏ గ్యారంటీని వారు అమలు చేయడం లేదని తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రాష్ట్రమంతా కరువు ఏర్పడిందని, రైతులను పూర్తిగా మోసం చేస్తున్నారని అన్నారు. తాను గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు 1000 కోట్ల అభివృద్ధి పనులు చేశానని తెలియజేశారు. ఎల్కతుర్తి నుంచి హుస్నాబాద్, సిద్దిపేట వరకు ఫోర్ లైన్ రోడ్డును కేంద్రం దగ్గర నుంచి తీసుకువచ్చానని అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప, బండి సంజయ్ ఎంపీగా ఉండి ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి, రాముడు పేరుతో రాజకీయం చేస్తున్నారని తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఈ ఎన్నిక తెలంగాణ తలరాత మార్చే ఎన్నిక అని తెలిపారు. జూటా మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, వీళ్ళు వచ్చిన తర్వాత పించన్లు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, అన్ని ఆగిపోయాయని ఆరోపించారు. అలాగే రైతుల ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ కి ఇస్తామని చెప్పి అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. మళ్లీ ఉమ్మడి హైదరాబాదును తెలంగాణ ప్రాంతానికి దక్కకుండా చంద్రబాబు శిష్యుడు రేవంత్‌రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. ఎంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను, ఏపీలో చంద్రబాబు గెలిస్తే ఆయన చేతిలో పెడతారని తెలియజేశారు. కాబట్టి ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. అంతేకాకుండా గౌరవెల్లి ప్రాజెక్టును 98 శాతం మేమే పూర్తి చేశామని, ఇంకా 2శాతం బాకీ ఉందని వీళ్ల అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిన దాన్ని పూర్తి చేయలేని అసమర్థులని అన్నారు. కాబట్టి అభివృద్ధి చేసే వినోదన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సాంబరాజు, ఎంపీపీ లక్ష్మీ బిల్ నాయక్, జడ్పిటిసి భూక్యమంగా, రామ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరిదాన్యం కుప్పలను ఢీకొని వాహనదారుడి మృతి

నవతెలంగాణ-మనోహరాబాద్



రోడ్డుపై ఆరబెట్టడానికి పోసిన వరి ధాన్యం కుప్పలను ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మనోహరాబాద్ మండలంలోని పాలాట శివారులో జరిగింది. మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన సుంచు సత్యనారాయణ (45) గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పోతారం గ్రామ శివారులో గల తన వ్యవసాయ పొలానికి బైక్‌పై వెళ్లినట్టు తెలిపారు. వ్యవసాయ పొలం వద్ద నుంచి లింగారెడ్డిపేట గ్రామానికి వెలుతుండగా మార్గమధ్యలో కుర్మ సురేష్ ఎదురుగా వచ్చినట్టు తెలిపారు. దాంతో ఆయనను తప్పించబోయిన సుంచు సత్యనారాయణ పాలాట గ్రామానికి చెందిన నర్సింలు బీటి రోడ్డుపై నిర్లక్ష్యంగా వేసిన వరి ధాన్యం కుప్పలను ఢీకొట్టడంతో అక్కడికక్కడే కిందపడిపోయాడు. తలకు రక్త గాయం కావడంతో చూసిన వారు అంబులెన్స్‌లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపా రు. అక్కడ చికిత్స పొందుతూ సత్యనారాయణ మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు. మృతుడి కొడుకు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రోడ్డుపై వరిధాన్యం ఆరబెట్టిన నర్సింలుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.. ఎవరైనా రోడ్డు కాకుండా వరి దాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, రోడ్డుపై ఆరబెట్టి వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని ఎస్ఐ తెలిపారు.

రోడ్ షో కు వచ్చిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-కౌడిపల్లి



కౌడిపల్లిలో కార్నర్ మీటింగ్ మండలం నుంచి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. శుక్రవారం నిర్వహించిన కార్నర్ సభకు బిఆర్ఎస్ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సార రామా గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంకా తొమ్మిది రోజులు కష్టపడి ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఉన్న వెంకటరామిరెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అబద్ధాలు చెప్పి అధికారంలో వచ్చినా కాంగ్రెస్ ను ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

అవకాశవాద మతోన్మాద పార్టీలను ఓడించండి

- హామీలను వాయిదా వేస్తున్న పార్టీలకు ప్రజలుకర్రు కాల్చి వాత పెట్టాలి
- సీపీఐ(ఎం) గెలిపించండి : అడివయ్య

నవతెలంగాణ-కొమురవెల్లి



అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దేవుళ్ళ మీద ఒట్లు వేస్తూ వాయిదా వేస్తున్న పార్టీలకు ఈ ఎంపీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య అన్నారు. శుక్రవారం కిష్టంపేట గ్రామంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్‌ల ఆధ్వర్యంలో హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాద, మతోన్మాద పార్టీల అభ్యర్థులను ఓడించాలని, సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని కార్మికులను కోరారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు కోసం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరారు. ఏనాడు కార్మికుల సమస్యలు కష్టాల గురించి మాట్లాడని కాంగ్రెస్, బీజేపీ, తెరాస అభ్యర్థులు ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. అన్ని వర్గాల సమస్యలపై అవగాహనా కలిగిన ఏకైక నాయకుడు ఎండి జహంగీర్ ను గెలిపించాలన్నారు జహంగీర్ ను గెలిపించాలన్నారు. డబ్బులు మద్యం పంచి గెలిచినా నేతలు ప్రజలను పట్టించుకోరని చెప్పారు.బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్న 10 ఏండ్ల కాలంలో ప్రజలపై పెను భారాలు మోపిందన్నారు. కార్మిక చట్టాలను మార్చిన బీజేపీ కి ప్రజలు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి జహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో హమాలీ సంఘం గ్రామ అధ్యక్షులు మాదాసు యాదయ్య, నాయకులు వెలికట్ల కనకయ్య, రవి, పేర్ల రాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంసిసి ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉండాలి

- మెదక్ జిల్లా రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మద్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతిరోజు సకాలంలో సమర్పించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్ ను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రంలో జీపీఎస్ మానిటరింగ్, 1950 కాల్ సెంటర్, కంట్రోల్ రూం, సి - విజిల్, ఎంసీఎంసి, సోషల్ మీడియా విభాగాల పనితీరును ఈడియం సందీప్, నోడల్ ఆఫీసర్ రామచంద్ర రాజు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వివరించారు. ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం పనితీరు పట్ల రిటర్నింగ్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు.

పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళిని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మెదక్




మెదక్ కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సరళిని ఎలాంటి పొరపాట్లు చెయ్యొద్దని, ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటర్ కి గుర్తింపు కార్డు ఉండాలన్నారు. ఫారం 13ఏ, 13బి, 13సి లను సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ గురించి, రాజకీయ పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఉద్యోగి తన విలువైన ఓటు వినియోగించాలని ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, పోస్టల్ బ్యాలెట్ల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఇతర నియోజకవర్గం నుంచి వచ్చి మెదక్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు కలెక్టరేట్, ఆర్డిఓ మెదక్ కేంద్రాలలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

చిరుత పులి సంచారం సీసీ కెమెరాకు చిక్కిన పులి

- ప్రజలు, రైతులు, గొర్ల కాపరు అప్రమత్తంగా ఉండాలి
- డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగరాణి



నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం ఇబ్రహీంపూర్ సెక్షన్ పరిధిలో చిరుత పులి గత రెండు నెలలుగా సంచరిస్తుంది, గురువారం రాత్రి సుమారు 7:30 గంటలకు దాహం తీర్చుకుంటూ సీసీ కెమెరాకు చిక్కిందనీ రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ రేంజ్ అధికారి నాగరాణి హెచ్చరించారు. గ్రామాలలో ఉండే రైతులు, గ్రామాలకు వెళ్లి ప్రజలు, బీడీ ఆకు, టేకుటాకు, అలాగే గొర్ల కాపర్లు, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఇబ్రహీంపూర్ ఆటవి ప్రాంతంలో గత రెండు నెలలుగా చిరుత పులి సంచరిస్తుందని, ఇదేకాక గురువారం ఆటవి ప్రాంతంలోనే చిరుత పులి దాహం తీర్చుకుంటూ సీసీ కెమెరాకు చిక్కిందని, దయచేసి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఫారెస్టు దగ్గర్లో ఉన్న వ్యవసాయ రైతులు కలిసికట్టుగా వెళ్లాలని, రోడ్డు మార్గంలో నడిచే ప్రయాణికులు రాత్రి వేళలో జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలని, సూచించారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని, వాహనదారులు సైతం జాగ్రత్తగా ఉండాలని, ముందస్తు హెచ్చరిస్తున్నామన్నారు.

25,26 తేదీల్లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశాలు

- జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్
- సమావేశాల కరపత్రాల విడుదల

నవతెలంగాణ-జహీరాబాద్



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాలు జహీరాబాద్ పట్టణంలో ఈ నెల 25, 26 తేదిలలో జరుగుతాయని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ తెలిపారు. ఈ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న సిఐటియు జిల్లా నాయకత్వంతో పాటు రాష్ట్ర నాయకులు కూడా హాజరు కానున్నారన్నారు. 1970లో సిఐటియు ఏర్పడ్డప్పటి నుంచి నేటి వరకు ఐక్యత పోరాటం నినాదంతో అనేక కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి భారీ మధ్యతరహా పరిశ్రమల నుంచి మొదలుకొని అసంఘటిత కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, కార్మిక చట్టాల అమలు, చట్టాల పరిరక్షణ, దేశ సమైక్యత, సమగ్రత కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. జహీరాబాద్ టౌన్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్న తమ సంఘం సమావేశాలను దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో కమిటి సమావేశాలలో గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కావున ఈ సమావేశాలను కార్మికులు, శ్రేయోభిలాషులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమలు, రంగాల నాయకులు సందీప్ రెడ్డి, నారాయణ, సంజీవ్, శివరామ రావు, మణిక్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రతిభ ఉన్న విద్యార్థులు ఎక్కడైనా రాణించగలుగుతారని ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికుమార్ అన్నారు. శుక్రవారం ఆచార్య డిగ్రీ కళాశాలలో టాస్క్ నేతృత్వంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించింది వివిధ మల్టీ నేషనల్ కంపెనీ వాళ్ల ఇంటర్వ్యూ ద్వారా ప్రతిభ కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసుకొని అపాయింట్మెంట్ ఆర్డర్‌ను అందజేసినారు. ఈ ఎన్నికైన అభ్యర్థులు తమ డిగ్రీ ఫైనల్ సెమిస్టర్ పరీక్ష పూర్తి అయిన తర్వాత ఉద్యోగాలలో చేరాలని పేర్కొన్నారు 56 మంది పాల్గొనగా 24 మంది ఎంపికైనారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి టీం లీడర్‌గా మానస్ వ్యవహరించారు. వివిధ కంపెనీల హెచ్.ఆర్ లను ఆచార్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టాస్క్ కోఆర్డినేటర్ నర్సింలు, అధ్యాపకులు నందు గౌడ్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి ఇష్టం లేక అవివాహిత ఆత్మ హత్య

నవతెలంగాణ-వర్గల్

పెళ్లి ఇష్టం లేక అవివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వేలూరు గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేలూరు గ్రామానికి చెందిన మల్లేశం కుమార్తె మౌనిక (21) టైలరింగ్ చేస్తుండేది. గత నెల 27 తేదీన మౌనిక పెళ్లి సంబంధం కోసం ఇతర గ్రామం నుంచి పెళ్లి చూపుల కోసం వచ్చారు. మౌనికకి పెళ్ళి ఇష్టం లేకపోవడంతో అదే రోజున గుర్తుతెలియని పురుగుల మందును తాగింది. మౌనికకు గుర్తించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రోజున మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
శనివారం | 4 మే 2024 | www.navatelangana.com

ఓటర్ స్లిప్పుల పంపిణీ పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని కింది బజార్, వార్డు నెంబర్ మూడు లోని, పోలింగ్ స్టేషన్ 80 పరిధిలో ఓటర్ స్లీప్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం పరిశీలించారు. బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ ఇన్ఫర్మేషన్ సభ్యులు పంపిణీ చేయాలన్నారు. రాజకీయ పార్టీల ఓటర్ లిష్ల పంపిణీ పై సమాచారం అందించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయరాదన్నారు. వారితో కలిసి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తూ ఫోటోలు దిగరాదని బిఎల్ఓ లకు సూచించారు. ప్రతి ఒక్క ఓటర్కు ఓటర్ స్లిప్పులు పోలింగ్ స్టేషన్ అడ్రస్తో కూడిన వివరాలను ఓటు హక్కు వినియోగం ప్రాధాన్యత స్లిప్పులను పంపిణీ చేయాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బిఎల్ ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

ఎమ్మెల్యే మాణిక్రావు, ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్



నవ తెలంగాణ - న్యాల్కల్ : బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే మాణిక్రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్కుమార్లో కోరారు. న్యాల్ కల్ చౌరస్తా రోడ్డులో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు బారస ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమాం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ప్రచార రోడ్ షో కార్నర్ ప్రోగ్రాం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలు చాలా కీలకమని ప్రజలు నాయకులు కార్యకర్తలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మీ సేవకుడిగా అందుబాటులో ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే అసత్య ప్రచారాలు నమ్మవద్దన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ , బారాస మండల అధ్యక్షులు మున్నూరు రవీందర్ , భాస్కర్ , నరసింహారెడ్డి , హద్నూర్ ప్రవీణ్ , మామిడిగి తుక్కారెడ్డి , షబ్బీర్ ఖాన్ , నిరంజన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి , మాజీ సర్పంచులు రవికుమార్ , వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు విజయం కోసం నేడు సీపీఐ(ఎం) విస్తృత సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి



సీపీఐ(ఎం) బలపర్చిన మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని సిపిఎం విస్తృత సమావేశం పిఎస్ఆర్ గార్డెన్, సంగారెడ్డిలో శనివారం ఉదయం 11 గంటలకు ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి జయరాజ్ తెలిపారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చుక్క రాములు, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులతో పాటు సిపిఎం ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శులు, సిపిఎం ముఖ్య నాయకులు హాజరవుతున్నారు. ఈ సమావేశానికి కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీ అభ్యర్థి విజయానికి విస్తృత ప్రచారం

మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, లక్ష్మీదేవి షెట్కర్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ తరపున మంగల్ పేట్ లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, సతీమణి లక్ష్మీదేవి సెట్కార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆరు గ్యారంటీలు, రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని అన్నారు... ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సంగీత జిత్తుసెట్కర్, వైష్ చైర్మన్ దారం శంకర్,భూమన్న, విద్య సాగర్, వీర్ శెట్టి, జీవన్, లక్ష్మాన్ శేట్, శెట్టి శంకర్ మహేందర్ వివేకానంద తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలిట్ బ్యూరో సభ్యులు నారాయణ ముదిరాజ్

నవతెలంగాణ - జోగిపేట



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలిట్ బ్యూరో సభ్యులు బి. నారాయణ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం యూత్ నాయకులు, మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షట్కార్ లతోపాటు రాష్ట్రంలో ఆయా నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే ముదిరాజులకు మేలు జరుగుతుందని ఈ విషయం గుర్తించాలని ఆయన సూచించారు. ముదిరాజు సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందిస్తున్నారని ఆయన అన్నారు. మిగతా పార్టీలు ముదిరాజులకు మోసం చేశాయని ఆయన సూచించారు.

బీబీ పాటిల్ పై అవాస్తవ ప్రకటనలు మానుకోవాలి

వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్

నవతెలంగాణ - జోగిపేట



బీబీ పాటిల్పై ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న అవాస్తవ ప్రకటనలు మానుకోవాలని వీరశైవ లింగాయత్ రాష్ట్ర ఫెడరేషన్ యూత్ అధ్యక్షులు ఆలూరి ఈశ్వర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం జోగిపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో 10 సంవత్సరాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన తెలిపారు. నాలుగు వేల కోట్ల నిధులతో రహదారు లను ఏర్పాటు చేశారన్నారు. బిబి పాటిల్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం అసెంబ్లీ బిజెపి సమన్వయకర్త జగదీశ్వర్, వీరశైవ లింగాయత్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ ప్రతినిధి, బిజెపి నాయకులు కరణం శివశంకర్, పట్టణ బిజెపి అధ్యక్షులు శివశంకర్, బిజెపి సీనియర్ నాయకులు బసవరాజ్ పాటిల్, బిజెపి నాయకులు రాజు దేశాయ్, వీరశైవ లింగాయత్ నాయకులు నాగిశెట్టి పాటిల్, శంకర్ కోష్టి, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ రామ్ రెడ్డిని పార్లమెంటుకు పంపుదాం

పటాన్ చెరు నుండి రికార్డు మెజార్టీ అందిస్తాం

నియోజకవర్గంలో బలమైన శక్తిగా బీఆర్ఎస్

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవ తెలంగాణ - పటాన్ చెరు

త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డికి పటాన్ చెరు నియోజకవర్గం నుండి 50 వేలకు మించి రికార్డు మెజారిటీ అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి బూత్ కమిటీల సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, లోక్ సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, శంకర్ యాదవ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలమైన క్యాడర్ కలిగి ఉందని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్ల కంటే త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల, డివిజన్లు, మున్సిపాలిటీల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఎమ్మెల్యే మాణిక్యరావు

నవతెలంగాణ-జహీరాబాద్



హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శుక్రవారం లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. 4 నెలల కాంగ్రెస్ పాలనలో అటు రైతులు, ఇటు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గాలి అనిల్ కుమార్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు వెంకట్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల , పద్మజ , నాయకులు మొహియుద్దీన్, తంజిం, యాకూబ్ , బండి మోహన్, నామ కిరణ్, అబ్దుల్లా,తులసీదాస్ గుప్త , ప్రభు యాదవ్ , రాకేష్, శివ ముదిరాజ్, బరూర్ దత్తాత్రి, విశ్వేశ్వర్ , గోరేమియ, హీసాముద్దీన్ , వెంకట్, వెంకట్ సాగర్, గైబు, సాజిద్, తదితరులు పాల్గొన్నారు .

అతుల్ కుమార్ అంజన్ మరణం తీరని లోటు

నవతెలంగాణ-సంగారెడ్డి : ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అతూల్ కుమార్ అంజన్ మరణం తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. మెహబూబ్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమ పోరాటాలు నిర్మించాలని అదే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు కృష్ణ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

అందని ద్రాక్షగా.. ఎస్బిఐ ఏర్పాటు

జిన్నారం ప్రజల ఆవేదన...
జాతీయ బ్యాంకు కోసం మూడు దశాబ్దాలుగా తప్పని తిప్పలు...
ఎస్బిఐ సౌకర్యం కోసం దూర ప్రాంతాలను ఇంకెన్నాళ్లు?

నవతెలంగాణ -జిన్నారం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు మాకు అందరి దాక్షగానే మిగిలిందని మండల కేంద్రమైన జిన్నారం వాసులు వాపోతున్నారు. రోజురోజుకు బ్యాంకులను ఆశ్రయించే వినియోగదారుల సంఖ్య పెరుగుతున్నా అధికారులు ఇవేమీ గుర్తించారా అంటూ మండిపడుతున్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో జాతీయ బ్యాంకు శాఖ ఏర్పాటు కల గానే మిగిలిందంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిన్నారం మండల కేంద్రంగా ఏర్పడి మూడు దశాబ్దాల కాలం గడుస్తున్న స్థానికంగా ఎస్బిఐ బ్యాంకు శాఖ లేకపోవడంతో తాము పడే అవస్థలు అన్నీ ఇన్ని కావంటూ ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి అవసరానికి లావాదేవీలకు బ్యాంకుల అవసరం పెరిగింది అన్న విషయం అందరికీ తెలిసిందే కదా అలాంటప్పుడు ఎస్బిఐ ఇలాంటి బ్యాంకు శాఖను మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేయడంలో సంబంధిత అధికార యంత్రాంగం మీనమేషాలు ఎందుకు లెక్కబెడుతున్నారంటూ పలువురు వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖ ఒకటి మాత్రమే ఇక్కడ చుట్టుపక్కల గ్రామాలకు కలిపి గతంలో ఏర్పాటు చేశారన్నారు. ఫలితంగా మండల కేంద్రమైన జిన్నారంతో పాటు ఉట్ల మంగంపేట దాది గూడెం, సోలక్ పల్లి, శివనగర్, అండూర్,మీజాజి గూడెం, రాళ్లకత్వ, రాళ్లకత్వ తండా, మాదారం కొడకంచి, వావిలాల చౌదరి గూడెం లక్ష్మీపతి గూడెం, గడ్డపోతారం, చెట్ల పోతారం, అలీనగర్, కిష్టయ్య పల్లి, జంగం పేట నల్తిగూడ పెద్దమ్మ గూడెం తదితర ప్రాంతాలకు సేవలందిస్తుండడంతో మండల కేంద్రమైన జిన్నారంలో ప్రధానంగా మరో జాతీయ బ్యాంకు ఏర్పాటు తప్పనిసరి అంటూ పలువురు వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా డ్వాక్రా సంఘాలు, ఇతరత్రా రోజువారి బ్యాంకు వినియోగదారులు పెరగడంతో కేవలం స్థానికంగా ఉన్న ప్రాంతీయ బ్యాంకు అయిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖ ద్వారా పూర్తిస్థాయి సౌకర్యాలు తమకు లభించడం లేదంటున్నారు. జాతీయ బ్యాంకులకు సంబంధించిన పనులకు సంబంధించిన అవసరాలు ఏవైనా కావలసి వస్తే ఇక్కడ బ్యాంకు శాఖ లేకపోవడంతో తిప్పలు తప్పడం లేదంటూ ఆవేదన చెందుతున్నారు.

దూర ప్రాంతాలకు వెళుతున్నాం...

మండల కేంద్రమైన జిన్నారంలో భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖ లేకపోవడంతో సంబంధిత బ్యాంకు ద్వారా అవసరమైన పనుల నిమిత్తం తాము దూర ప్రాంతాలైన నర్సాపూర్, గుమ్మడిదల ,అన్నారం, బొంరంపేట షాపూర్ నగర్, బాలానగర్ లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందంటూ పలువురు తమ నిస్సహాయతను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యను గుర్తించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు. జిన్నారం మండలం పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందడం, కార్మికులు రైతులు, మహిళలు, వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు, ఉద్యోగులు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు ఇతరత్రా సంస్థలకు ఇక్కడ భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖ ఏర్పాటు చేసినట్లయితే సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

తక్షణమే ఎస్బిఐ బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయాలి...

మండల కేంద్రమైన జిన్నారంలో జిన్నారం తో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల సౌకర్యార్థం వెంటనే ఎస్బిఐ శాఖ ఏర్పాటుచేసి స్థానికులు



పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలని పలువురు కోరుతున్నారు.

ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటు తక్షణ అవసరం

.... రైతు నేత శ్రీనివాస్ యాదవ్



మండల కేంద్రమైన జిన్నారంలో వినియోగదారుల సౌకర్యార్థం జాతీయ బ్యాంక్ అయినటువంటి భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖ ఏర్పాటు అత్యంత అవసరమని పెద్దమ్మ గూడెంకు చెందిన రైతు నేత గొర్ల శ్రీనివాస్ యాదవ్ అభిప్రాయ పడ్డారు.

ఎస్బిఐ ఏర్పాటుతో సమస్యలు దూరం

: విజయ్ గౌడ్



మండల కేంద్రమైన జిన్నారంలో భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖ ఏర్పాటు చేయాలని మాదారం చెందిన యువకుడు సాయమొల్ల విజయ్ గౌడ్ కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణమే సమస్యను గుర్తించి ఎస్బిఐ బ్యాంకు ను జిన్నారంలో ఏర్పాటు చేయాలన్నారు.

అధికారం ఉన్నా అభివృద్ధి సున్నా

కాంగ్రెస్ నాయకులు ఫైర్

నవతెలంగాణ -ఐడీఏ బొల్లారం



దాదాపు 20 సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఏ రోజు అభివృద్ధిని పట్టించుకోకుండా కాలయాపన చేసి ఉన్నపళంగా బొల్లారంపై ప్రేమ పుట్టుక రావడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బొల్లారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రోడ్డు షోలో మాజీ జడ్పీటిసి బాల్ రెడ్డి హరీష్ రావు కాళ్లు మొక్కుతా అంటూ వ్యాఖ్యానించడంపై తీవ్రంగా మండిపడ్డారు. 20 ఏళ్లుగా అధికారంలో ఉన్నా కూడా ఏ రోజు మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడని వ్యక్తి ఎన్నికలవేళ ప్రజలను మోసగించాలనే ఉద్దేశంతో మరోసారి మాయమాటలు చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. పదేండ్లు కాంగ్రెస్, మరో పదేండ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించాడే తప్ప బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధికి ఏ రోజు కృషి చేయలేదన్నారు. గాంధీనగర్ లో డంపు యార్డ్ తో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోలేదన్నారు. సామాన్య ప్రజలకు తాగునీటిని అందించలేని దుస్థితికి తీసుకెళ్లాడని విమర్శించారు. ఇక బీసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ చెప్పనవసరం లేదన్నారు. అన్ని విధాలుగా బొల్లారాన్ని వెనుకబాటు తనానికి గురిచేసిన మొదటి వ్యక్తి మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి అని తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. వారిది ధన బలమైతే మాది అంగబలం అన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, కోఆప్షన్ సభ్యుడు మునీర్, నాయకులు వెంకటయ్య, నర్సింహారాజు, తహీర్ , బషీర్ ప్రవీణ్ , ఉపేందేర్ , సాయి పాల్గొన్నారు.

నీలం మధును గెలిపించుకుంటాం

మధును కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించిన వివిధ సంఘాల నాయకులు

నవతెలంగాణ - పటాన్ చెరు



పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజుకు అండగా నిలబడి, గెలిపించుకుంటామని వివిధ సంఘాలు, అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని చిట్కూల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. మధును మర్యాదపూర్వకంగా కలిసి తమ సంపూర్ణ మద్దతు ను తెలిపారు. గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ, గిరిజన సంఘాల జేఏసీ రవి, నాయకులు, పాశ మైలారం కు చెందిన కురుమ సంఘం మోటే వీరేశం, పాపన్నపేట మండలం అన్నారం కు చెందిన గ్రామ అధ్యక్షులు ప్రసాద్, చిలిపి చెర్ల మండలం గీతాపుర బాబు సింగ్, శ్యామల తండా ప్రేమ్ కుమార్, తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎర్రగడ్డ ప్రతినిధులు ఎల్లోరా శివయ్య రుద్రారం శంకర్, సామిల్, చిట్కుల్ సనా వెంచర్ శంకర్ తదితరులు నీలం మధును కలిశారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్




నారాయణఖేడ్ మండలంలోని పగిడిపల్లి, జుజాల్పూర్, పంచగమ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అన్ని గ్రామాలను ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తుంది. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.... ముందుగా నాకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు, నాకోసం ఎన్నో కష్టాలు పడి నా విజయంలో కీలక బాధ్యత వహించిన నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.... అలాగే ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. గత ప్రభుత్వంలో నారాయణఖేడ్ కి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు .. నన్ను ఎలా అయితే గెలిపించారో మన ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్ గారిని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాకేష్ షెట్కార్, జిల్లా అధ్యక్షులు నిర్మల జగ్గా రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ శశికళ యాదవ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్, మండల అధ్యక్షులు మనిక్ రావు, గుండె రావు పాటిల్ , శ్రీకాంత్ రెడ్డి నారాయణ్ జాధవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ -జిన్నారం : కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని దమ్మ గౌని రవీందర్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేశ్ అన్నారు. జిన్నారం మండల పరిధిలోని అండూర్ గ్రామంలో శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపుకు మద్దతుగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ,ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్ లతోపాటు జిన్నారం మండలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ దాసరి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు మహేష్ దుర్గేష్ ,రాజిరెడ్డి, గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్, మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్, నారబోయిన శ్రీనివాస్, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కలాలి రాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగురాజు ,యువనేత నరేష్ అండూర్ స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై విస్తృత ప్రచారం



నవ తెలంగాణ - న్యాల్కల్ : పార్లమెంట్ ఎన్నికలు రోజురోజుకు సమీపిస్తున్న వేళ బిజెపి నాయకులు ప్రచారం జోరు పెంచారు. జహీరాబాద్ బిజెపి ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకోవడం ఖాయమని ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ కోడలు వచన పాటిల్ అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కోడలు వచన పాటిల్ రేజింతల్ , మీర్జాపూర్ (బి) గ్రామాల్లో విస్తృతంగా పార్టీ సంక్షేమం చూసి బీజేపీ పార్టీకి ఓటెయాలని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ప్రచారం చేసిన వారిలో బీజేపీ నాయకులు ఎంపిటిసి దేశెట్టి పాటిల్ , ఓంకార్ , మల్లేష్ , బసవరాజ్ పాటిల్ , మిర్జాపూర్ (బి) మంగలి నర్సింలు , సాయిరాం , శేఖర్ , శ్రీకాంత్ , మహిళలు జ్యోతి పాటిల్ తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలకు బుద్ధి చెప్పండి

మంత్రి హరీశ్రావు పిలుపు

నవతెలంగాణ -ఐడీఏ బొల్లారం



వెంకట్రాంరెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించి, కారు గుర్తుపై ఓటు వేయాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్రావు బొల్లారం మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మీటింగ్లో పిలుపునిచ్చారు. దీనికి కార్యకర్తలు వేలసంఖ్యలో పెద్దఎత్తున హాజరయ్యారు. దీనికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ రోజా బాల్రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు


నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



నారాయణఖేడ్ మండలం లోని పిప్రి ఇత్రా నాయక్ తండా టిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నెహ్రూ నాయక్, గోపాల్, శివరాం, జైపాల్, వసరం, తులశిరం, లక్ష్మాన్, హేమ్లా నాయక్, జైపాల్ నాయక్, దేవుసింగ్ నాయక్, భీమ్లా నాయక్, సంగ్రామా నాయక్, హరిషింగ్ నాయక్, కిసాన్ నాయక్ ఈ కార్యక్రమంలో విట్టల్, నెహ్రూ, భూపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జలీల్ కూతురు వివాహానికి హాజరైన ఖేజర్ యాఫాయి


నవతెలంగాణ - జహీరాబాద్



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖేజర్ యాఫాయి తన అభిమాని మహమ్మద్ జలీల్ కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం రాత్రి కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా కేంద్రం లో గల నిజాం కళ్యాణ మండపంలో జరిగిన వివాహానికి తన అనుచర గణంతో కలిసి వెళ్లి ఆశీర్వదించారు.

చిన్నచెల్మెడ అంగన్వాడీ సెంటర్ గ్రాడ్యుయేషన్డే

నవతెలంగాణ - మునిపల్లి



మండల పరిధిలోని చిన్నచెల్మెడ అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం గ్రాడ్యువల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రేణుకా పటేట్ మాట్లాడుతూపిల్లలను ప్రపంచానికి పరిచయం చేస్తుంది అంగన్?వాడీ కేంద్రమేనన్నారు. కేంద్రంలో విద్యతోపాటు క్రమశిక్షణ అలవర్చుకొని 5 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రాథమిక పాఠశాలకు వెళ్తారన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వేరే పిల్లలను చేర్పించడం కోసమే యాన్యువల్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శైలజ, పంచాయతీ కార్యదర్శి అనిల్, అంగన్వాడి టీచర్ మీనాక్షి , పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలు, ఉపాధి హామీ పనుల పరిశీలన

నవతెలంగాణ - మునిపల్లి



మండల పరిధిలోని పెద్దగోపులారం, బుదేరా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, నర్సరీలను కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అధికారి మమత, ప్లాంటేషన్ జిల్లా మేనేజర్ మనీకుమార్, అంబుడ్స్మెంట్ అధికారి బోజిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఆర్డీ ఆఫీసర్ మమత మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.అలాగే ప్రస్తుతం ఎండాకాలం కావడంతో కూలీలకు నీరు, వైద్య, టెంట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులోఉండేలా చూడాలన్నారు. అదే విధంగా నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆమె వెంట ఏపీఓ యాదగిరి, ఈసీ స్టీఫెన్ తదితరులు ఉన్నారు.

జ్యోతి నగర్లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -ఐడీఏ బొల్లారం



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ఉధృతంగా చేపట్టింది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 16'వ వార్డు జ్యోతినగర్'లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీలో మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు వాసు, సింహాచలం, దిలీప్, జైరాం, ఢిల్లీ, సాయి, మున్నా, ప్రసాద్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పోస్టల్ ఓటింగ్

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ ను నేటి నుండి ఈనెల 8వ తేదీ వరకు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, ఆయా ఓటర్లు ఎంచుకున్న నియోజకవర్గం ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో లేదా అదనపు ఫెసిలిటేషన్ సెంటర్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు.

బుద్దాయిపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ -వట్పల్లి

మండల పరిధిలోని బుద్దాయి పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. శుక్రవారం బి ఆర్ ఎస్ నాయకులు సదానందం తో కలిసి మండల నాయకుడు వీరారెడ్డి జహీరాబాద్ నియోజకవర్గం పార్లమెంటరీ అభ్యర్థి అనిల్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

నవతెలంగాణ -మనూర్



గత ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా పి సంజీవరెడ్డి యం పి అభ్యర్థి సురేష్ శెట్కార్ లు అన్నారు. శుక్రవారం మండలం కేంద్రం మనూర్ లో కాంగ్రెస్ కార్యకర్తలసమావేశంలో వారు పాల్గొన్నారు బీజేపీ బి ఆర్ యస్ రెండు పార్టీలు ఒకటే అని వారు ప్రజల కు ఏమి చేయరు అని విమర్శించారు . గతంలో చేయని వాళ్లు ఇప్పుడు చేస్తాం అని చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. ఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ దే అని తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తలు కష్ట పడి భారీ మెజారిటీ తో సురేష్ శెట్కార్ ను గెలిపించాలన్నారు. గ్యారంటీ లు అమలుకు ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటుందన్నారు. కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గం ఇంచార్జ్ శశికల యాదవ రెడ్డి నాయకులు పి సంగారెడ్డి సుభాష్ పాటిల్ కె దిగంబరరెడ్డి నిరంజన్ బ్రహంరెడ్డి సిద్దారెడ్డి జగదీష్ రెడ్డి సంగన్న రాజు దొండిరావు నర్సిములు నారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు .

మృతుడి కుటుంబానికి వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ - ఐడీఏ బొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధి లోని పోచమ్మ బస్తీలో నివసించే ఒడిశా వాసి రనజన్గిరి(45) అనారోగ్యం'తో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కాంగ్రెస్ యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వి.వి.ఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం రూ.5,000, హెర్టెక్స్ పరిశ్రమ యూనియన్ సభ్యులు మానవత్వంతో ముందుకు రూ5,000ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లక్ష్మన్ , ధర్మేందర్, జితేందర్, బసంత్, బిపు, అనిల్, దీపు , కాలనీవాసులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం జోలికొస్తే ఖబర్దార్



నవతెలంగాణ-చిలిపిచెడ్

బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మారుస్తావనడం సమంజసం కాదని మండలంలో జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ అన్నారు. ఈ రోజు దేశ ప్రధాని కుర్చీలో కూర్చున్న మోడీ కూడా ఈ భారత రాజ్యాంగం పుణ్యమే అని గుర్తుంచుకోవాలి భారత రాజ్యాంగం అనేది ఏ ఒక్కరి సొత్తు కాదని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల సోదరులకు హక్కులను కల్పిస్తూ దేశ సంపదను ఎలా సృష్టించుకోవాలనే అంశాలతో కూడుకున్నటువంటి రాజ్యాంగాన్ని కొందరి మేలుకొరకే రాజ్యాంగాన్ని మారుస్తామనడం సరికాదని అన్నారు రాజ్యాంగాన్ని మారుస్తమానం కాకుండా హెూటకును రద్దు చేస్తామని ముందుకు వచ్చి బిజెపి ప్రభుత్వం ఓటు అడగలే అని మాల మహానాడు తరపున జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ అన్నారు. మాల మహానాడు మండల అధ్యక్షులు బేగరి బాలరాజు జిల్లా ప్రచార కార్యదర్శి ఆతినారం సత్యం ఉపాధ్యక్షులు సుభాష్ ప్రధాన కార్యదర్శి సత్యం సహాయ కార్యదర్శి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. వారు మండల కేంద్రంలోని ఒకటవ వార్డు రెండవ వార్డు ప్రచారం చేస్తూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేశారు. బీజేపీ బీఆర్ఎస్ రెండు పార్టీలు 10 సంవత్సరాల నుంచి ప్రజలను అడుగడుగునా మోసం చేస్తున్నాయన్నారు. ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మధు అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇంచార్జ్ వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మావురం రుచిత, సామల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్లలో మౌలిక వసతులు కరువు

- చోద్యం చూస్తున్న అధికారులు
- చెప్పినట్లు వినకుంటే నోటీసులు సస్పెండ్లు
- దిక్కుతోచని స్థితిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఆపరేటర్లు

నవతెలంగాణ-పాపన్నపేట

పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంగా తయారైంది విద్యుత్ వ్యవస్థ. జీతం జానెడు. విధులు మూరెడు. అధికారికి కోపం వచ్చినా ఇంటికే, తనకు కోపం వచ్చినా ఇంటికే అన్న చందంగా తయారైంది. విద్యుత్ వ్యవస్థ సంవత్సరానికి 24 గం.లు విధులు నిర్వహించాలి. అయినప్పటికీ పండుగొచ్చినా, పబ్బ మొచ్చినా సెలవు లేని నౌకరి. రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నప్పటికి ప్రజలకు,వ్యవసాయ దారులకు విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా 24 గం.లు విద్యుత్ సరఫరా చేస్తున్న పాపానికి పైవన్నిటికి నోచుకోవడం లేదనే చెప్పాలి. ప్రతీ రోజు పాములు, తేళ్లు, విశసర్పాలతో స్నేహం చేయాల్సిందే. పైగా రాత్రింబవళ్లు ఒక్కరే విధులు నిర్వహిస్తుండటం ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ సమస్యలే మే నెలలో ఎండల తీవ్రత విపరీతంగా ఉన్నప్పటికీ పవర్ ట్రాన్ఫార్మర్లకు ఎర్తింగ్‌లకు వాటర్ పడతామంటే నీరు లేని పరిస్థితి. మెదక్ జిల్లాలోని అనేక సబ్ స్టేషన్‌లలో కంట్రోల్ రూములు లేక ఆరుబయట పడుకునే పరిస్తితి దాపురించించి. సంవత్సరాల తరబడి సబ్ స్టేషన్‌లలో ఫర్నిచర్, వాటర్, గ్లౌస్లు, రెయిన్ కోట్లు ఇవ్వని పరిస్థితులు దాపురించాయి. ఇదేమిటని అధికారులను ప్రశ్నిస్తే, వేధింపులు, బదిలీలు, పనిష్మెంట్లు, కొన్ని సబ్‌స్టేషన్‌లలో 4 ఆపరేటర్లతో విధులు నిర్వహిస్తు, మరికొన్ని చోట్ల 2 ఆపరేటర్‌లతోనే పనులు కానిస్తున్నారు. జిల్లాలో చాలా సబ్ స్టేషన్ పరిధిలో దాదాపు 20-25 సం. కింద వేసిన విద్యుత్ లైన్లు ఉన్నాయి. వాటికి తోడు లైన్‌ల కింద చెట్లను నాటడంతో అవి ఆకాశమంత ఎత్తుకు పెరిగి గాలి, దుమారం వచ్చిన సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పుతుంది. దీనికి తోడు ప్రతీ సబ్ స్టేషన్‌లో పని చేసే ఆపరేటర్ తన స్వంత ఫోన్ నుండే విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు ఫోటోలు తీయటం, రీడింగ్ తీయమని అధికారులు వేధిస్తున్నారు. ఇన్ని అవకాశాలు కల్పించిన అధికారులు సబ్ స్టేషన్ ఆపరేటర్ల ఫోన్ సౌకర్యం కల్పించాలని లేని యెడల మా స్వంత ఫోన్లను స్విచ్ అఫ్ పెడతామని ఆపరేటర్‌లు స్పష్టం చేస్తున్నారు. సబ్ స్టేషన్లో వర్షాకాలం గడ్డి పెరిగితే తొలగించే బాధ్యత ఆపరేటర్లదే అవుతుంది. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో కూలీలు దొరక్క నానా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్‌లలో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని మెదక్ జిల్లా సిఐటీయూ మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.చంద్రబానప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో మాకు ధర్నాలు, ఉద్యమాలు, అరెస్టులు కొత్తవేమి కాదని ఆయన ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో నాయకులు, ఆపరేటర్‌లు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతాం

- నీలం మదుకు అత్యధిక మెజార్టీ ఇవ్వాలి
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- ఎంపీ టికెట్ ఇస్తామని నన్ను మోసం చేశారు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి రోడ్ షో నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ నర్సాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి కాంగ్రెస్ నాయకులంతా జై కాంగ్రెస్ జై నీలం మధు అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. ఈ ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్నర్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటి పథకాలు అమలు చేసి చూపించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలాలు ఉన్న యజమానులకు ఇండ్ల నిర్మాణం కోసం 5 లక్ష లు ఎస్సీ ఎస్టీలుఆరు లక్షల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. వచ్చే ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఖచ్చితంగా చేసి తీరుతామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ను ఆశీర్వదించి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని అన్నారు. అనంతరం మాజీఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం లంచగొండి విధానాన్ని అవలంబించి తెలంగాణను సర్వనాశనం చేసిందన్నారు. మెదక్ ఎంపీ టికెట్ తనకు ఇస్తానని చెప్పి డబ్బులు ఉన్న వ్యక్తికి మెదక్ ఎంపీ టికెట్ ఇచ్చి తనను మోసం చేశారన్నారు.



కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ ఎమ్మెల్యేగా తక్కువ మెజారిటీతో ఓడిపోయిన నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. రెట్టింపు ఉత్సవంతో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బీసీ బిడ్డ అయిన నీలం మధు ముదిరాజును నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేరళ ఎంపీ సురేష్, రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, ఎంపీపీ సురేష్ నాయక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని పిఓ, ఏపిఓ, పోలింగ్ సిబ్బందికి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవసారి జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ఎన్నిక అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది ట్రైనింగ్ క్లాస్ లాకు తప్పని సరిగా హాజరు కావాలని తెలిపారు. పోలింగ్ డే సందర్భంగా పిఓ లు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యత పై క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ ప్రతి అంశానికి విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిన నేపథ్యంలో పిఓ బుక్‌ను పొందుపర్చిన నియమావళి ప్రకారంగా విధులు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ సందర్భంగా పాటించవలసిన అంశాల గురించి వివరించారు. మాక్ పోలింగ్ ఉదయం 5:30 గంటలలోగా పూర్తి చేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. పిఓలు ఎలాంటి పొరపాట్లు చేయరాదన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈవిఎం లు తీసుకొని పోలింగ్ డే పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పిఓలదే అన్నారు. పోల్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటారని, ఓటరు బూత్ దగ్గర బిఎల్ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే లోనికి రానివ్వాలని, నిర్దేశించిన సమయంలో పోలింగ్ ఏజెంట్ ఉండాలి. ఓటరు స్లిప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ గుర్తించిన గుర్తింపు కార్డ్ లను తీసుకొని రావాలని, రిసెప్షన్ సెంటర్ లో టేబుల్స్ ఎక్కువగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద టాయిలెట్, త్రాగు నీరు, లైటింగ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈవిఎం ల బాధ్యత పిఓ లదే అన్నారు. పోలింగ్ ఏజెంట్ స్థానిక పోలింగ్ స్టేషన్ లో ఉంటే అతనికి ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు వేయాలి. పోలింగ్ బూత్ ఏజెంట్ ఆ నియోజకవర్గంలో ఓటరు అయి ఉండాలని, 18 సంవత్సరాల వయస్సు దాటిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. సహాయకులుగా వచ్చిన వారికి రైట్ హ్యాండ్ నెక్స్ ఫింగర్‌కు సిరా చుక్క వేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి సర్వీస్ ఓటరుగా ఫారం ఇవ్వడం జరుగుతుందని, ఒక్కొక్క ఎలక్షన్‌కు నిబంధనలు మారుతున్న నేపథ్యంలో పిఓలు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. శిక్షణ కార్యక్రమంను సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర, మెదక్ తహశీల్దార్ శ్రీనివాస్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.





మహిళనే కానీ ఉక్కు మహిళను

నవతెలంగాణ-కౌడిపల్లి

బిఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే మహిళనే కానీ ఉక్కు మహిళగా మారుతానని నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కార్యకర్తలకు హామీ ఇచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి రోడ్ షో నిర్వహించారు. దాదాపు కిలోమీటర్ దూరం నుంచి రోడ్ షో ద్వారా కార్యకర్తలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలను ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. కార్యకర్తల కోసం ఇప్పటివరకు మహిళగా ఉన్న నేను ఉక్కు మహిళగా మారేందుకు వెనుకాడనన్నారు. మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే బాన్సువాడ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఆయన ఇచ్చిన హామీలకు మూడు లక్షల కోట్ల బడ్జెట్ అవసర పడుతుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని నమ్మకపోవడం వల్లనే దేవుళ్ళ మీద ఒట్లు వేసి ప్రజలను నమ్మిస్తున్నారని ఆయన విమర్శించారు. 100 కోట్ల ట్రస్టు ద్వారా ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్‌లో నిర్మించి నిరుద్యోగ యువతకు పై చదువుల కోసం శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆరు నెలలోనే కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు నమ్మకం పోయిందని వారు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలు ఉచిత విద్యుత్తు, దళిత బంధు, రైతు బీమా, రైతు బంధు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ ఈ సంక్షేమ పథకాలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, జెడ్పిటిసి కవిత అమర్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్, ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులు గుంజరి ప్రవీణ్ కుమార్, వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ నెంబర్ మన్సూర్, బాన్సువాడ మహిపాల్ రెడ్డి, నాయి కోటి లింగం పటేల్, శ్యాంసుందర్రావు, కాంతారావు, సాయ గౌడ్, సత్తయ్య, గౌ రెడ్డి, మాధవరెడ్డి, సోమక్క పేట బెస్త లక్ష్మణ్, పోల నవీన్ కుమార్, శ్రీనివాస్, పాల్గొన్నారు.



అభివృద్ధి చూసి బీజేపీకి ఓటు వేయాలి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

గత పది సంవత్సరాల కాలం లో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యం లో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి మూడోసారి భారతీయ జనతా పార్టీని ప్రజలు గెలిపించా లని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇసుక పాయల తాండ ఆరేపల్లి గొట్టిముక్కుల రాఘవాణి తాండ పెద్దశంకరపేట పట్టణంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో నే 161వ జాతీయ రహదారి పనులు జరిగాయి అన్నారు. గరీబ్ కళ్యాణ్ అన్న యువజన ద్వారా దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా ప్రతి ఒక్కరికి బియ్యం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాయకులు సూర్య ప్రకాష్ వడితే సుభాష్ శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ శ్రీహరి సంగమేశ్వర్ బొగుడాల కృష్ణ సాయిలు ఆయా గ్రామాల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియాను దూషించిన తోపాజిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సాపూర్

మీడియాను దూషించిన ఉమ్మడి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోపాజి అనంత కిషన్‌పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం నర్సాపూర్ లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌కు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీల మధుకు మద్దతుగా శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రధాన అనుచరుడు తోపాజి అనంత కిషన్ కొన్ని పేపర్ల పట్ల, ఎలక్ట్రానిక్ మీడియా పట్ల అసభ్యకరంగా మాట్లాడారని వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ తోపాజి అనంత కిషన్ చదువుకొని అజ్ఞానిలా పేపర్ల పట్ల, ఎలక్ట్రానిక్ మీడియా పట్ల అసభ్యకరంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్టానం వెంటనే స్పందించి తోపాజి అనంత కిషన్‌పై చర్యలు తీసుకోవాలని లేకుంటే జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు గౌడ్, శ్రీనివాస్, కరీం, సుధాకర్, బిక్షపతి , శంకర్, యాదగిరి, భాస్కర్ ,శ్రీశైలం, దస్తగిరి, మైపాల్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కొల్చారం: వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కొల్చారం మండలంలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం మండలంలోని ఏడుపాయలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సుధాకర్, వెంకట్ రాజు, రాజేశ్వరి, ప్రభు, సుబ్బారావు లను శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించారు. 120మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి ప్రతిఒక్కరు టచ్లో ఉండాలంటూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని క్రీడా ఉపాధ్యాయులు సుధాకర్ సూచించారు. ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ఫోన్లలో బంధించుకున్నారు.

కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ ఫెయిల్

- అంతంత మాత్రమే హాజరైన ప్రజలు, కార్యకర్తలు

నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ అట్టర్ ప్లాప్ ఫెయిల్ అయిందని అదే పార్టీకి చెందిన నాయకులు గుసగుసలాడుకున్నారు. ఈ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. అయితే ఈ మీటింగ్ కు వందలాదిమంది ప్రజలు, కార్యకర్తలు వస్తారని కాంగ్రెస్ నాయకులు ఆశించారు. అయితే ప్రజలు. కార్యకర్తలు అంతంత మాత్రమే రావడంతో వచ్చిన ప్రజలు మాత్రం నిరుత్సాహం చెందారు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రసంగం సైతం ప్రజలను ఆకట్టుకునే విధంగా లేకపోవడంతో ప్రజలు, నాయకులు మీటింగ్ వినడానికి అంతగా శ్రద్ధ చూపలేదు.

లక్ష మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటాం



నవతెలంగాణ-మనోహరాబాద్

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డిని లక్షకు పైగా మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బసన్నగారి సత్యనారాయణగౌడ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డికి మద్దతుగా తూప్రాన్ మండలం నాగులపల్లి, జండాపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలతో గద్దెనెక్కిన వంద రోజులుగడుస్తున్నా ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థికి ప్రజలంతా ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అహమద్, మాచిరెడ్డి కృష్ణారెడ్డి, శేరి నర్సింహరెడ్డి, సంతోష్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాంగ్రెస్ చేరిక



నవతెలంగాణ-కౌడిపల్లి

బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు చిలుమల సుహాసిని రెడ్డి, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావ్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు పదిమంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీతో ప్రజలను అభివృద్ధి పథంలో ముందు ఉంచేందుకు తన వంతు కృషి చేస్తారని ఆయన తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఆగస్టు 15 తారీకు నాడు రుణమాఫీ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, వీరేష్ గౌడ్, నాగరాజు, కిరణ్, జగదీష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-చేగుంట

పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి విజయం కోసం బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వ హాయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు అమలు చేయడంలో విఫలమైందని మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్ అన్నారు. పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి మాట్లాడుతూ వెంకట్రాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, లక్ష్మణ్, సత్యనారాయణ, బర్నల్ సింగ్, సంద్రు గు రవి, దశరథ, అనిల్ కట్ల శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత కాంగ్రేస్‌కు ఓటేయవద్దు

- రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్




నవతెలంగాణ-మనోహరాబాద్

కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నా ఇచ్చిన కనీస హమీలను కూడా అమలు చేయలేని దుస్థితిలో ఉందని అలాంటి మోసపూరిత పార్టీకి కాకుండా బీఆర్ఎస్‌కు ఓట్లేసి గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మంలంలోని కూచారం, కూచారం తాండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలంతా గతంలో కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి గుర్తు చేస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే రైతుబంధు, రైతు రుణమాఫీ, లాంటి సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రేస్ వచ్చిన తరువాత కరెంటు కోతలు, అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. అభివృద్ధిని కాంక్షించే ప్రజలంతా బీఆర్ఎస్‌వైపే ఉన్నారని బీఆర్ఎస్ అభ్యర్థిని బారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, మండలం పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, మంగ్యానాయక్, ఉదయ్‌రంజన్‌గౌడ్, పంజా భిక్షపతిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ మూడోసారి దేశ ప్రధాని చేసేందుకు అందరం కలిసికట్టుగా బీజేపీకి ఓటు వేద్దామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో బూతు లెవల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు విజయం కోసం ఇంటింట ప్రచారం నిర్వహిం చాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి బుచ్చయ్య జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ వెలుర్తి మండల అధ్యక్షుడు చెంది నరసింహులు మాట్లాడారు. గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీజేపీ చేసిన అభివృద్ధి పనులను తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి శోభన్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ వెల్దుర్తి మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నీలం మధు గెలుపు తథ్యం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు నల్లేరు మీద నడికే అని మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మసూద్ అలీ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మధు గెలుపు ఖాయమన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు బీజేపీకి దూరమయ్యారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తుందని మెదక్ ఖిల్లా పై మూడు రంగుల జెండా ఎగరడం ఖాయమన్నారు.

నవతెలంగాణ
4
సిద్దిపేట
శనివారం | 04 మే 2024 | www.navatelangana.com

బీజేపీ, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు

నవతెలంగాణ-మర్కుక్



బీజేపీ, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు ప్రజలు ఎవ్వరు నమ్మే పరిస్థితులలో లేరని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని పాతూరు గ్రామంలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో త్రాగునీరు, సాగునీరు, కరెంటు కష్టాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంటు, నీళ్ళ కష్టాలు మొదలయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, సీనియర్ పిట్ల సత్యనారాయణ, బబ్బూరి రాందాస్ గౌడ్, నర్సింలు, మల్లేశం, భాస్కర్, కృష్ణ, సత్తయ్య, తదితరులున్నారు.

సీఎంకు రాజీవ్ చిత్రపటం అందించిన నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలో కార్నర్ మీటింగ్‌కు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటం అందించినట్లు 37వ వార్డ్ కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మీ - ఆనంద్ తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ సమస్యల పైన నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, నాయకులు వహీద్ ఖాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లోని గాగిల్లాపూర్, సలాక్‌పూర్, మద్దూరు ,బెక్కల్, హనుమతండ, లింగాపూర్, గ్రామాల నుంచి మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల సాయిలు ఆధ్వర్యంలో డిసిసి జనగామ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, సమక్షంలో ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బోయిని శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ కాటం రావుల కమలాకర్‌తోపాటు 500 మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, బెక్కల్ దేవస్థానం చైర్మన్ చొప్పరి మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు బందారం శ్రీనివాస్ గౌడ్, కొమురవెల్లి డైరెక్టర్ కామిడీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయంలో సంక్షేమ పథకాలు లేక ఇబ్బందులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు జెడ్పిటిసి లక్ష్మి లింగంలు అన్నారు. మండలంలోని లక్ష్మీ నగర్, మల్లుపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలను కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, జోగ్యారి బాల నరసింహులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట కమలాకర్ రెడ్డి, లింగం, సల్లూరి మల్లేశం గౌడ్ నంతా బాపు రెడ్డి, రాజ మహేందర్ రెడ్డి, వల్లాల సత్యనారాయణ, హైమద్, నరసింహారెడ్డి, మాల మల్లేశం రాజిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

పాములపర్తిలో బిజెపి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామం మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునంద్ రావుకు మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు తాడూరి మహేశ్ గౌడ్ ల ఆధ్వర్యంలో వారు ఇంటింటికి తిరుగుతూ 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఉద్యమ నేత రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగం సత్తయ్య, పాములపర్తి బూత్ అధ్యక్షులు రాజు, లెక్కల సురేష్, బీసీ మోక్ష అధ్యక్షులు శ్రీనివాస్, రమేష్ గుప్తా, తదితరులున్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్



అధికారం ఉన్నా లేకున్నా కార్యకర్తలకు అండగా ఉంటామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలంలోని బంగ్లా వెంకటపూర్ గ్రామనికి బిఆర్ఎస్ కార్యకర్త అనమైన శివ రాములు (51) వ్యవసాయ పొలం వద్ద అప్పుల బాధతో మనస్తాపనికి గురై ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకుని మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులని పరామర్శించారు. శివరాములు కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యకర్తల కుటుంబానికి ఎటువంటి ఆపద సంభవించిన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన మాజీ సర్పంచ్ బాపిరెడ్డి, మాజీ డైరెక్టర్ నర్సింలు భారస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, బారసా నాయకులు సాజిద్ , భాస్కర్ , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయం

మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి విజయం ఖాయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రిహరీశ్ రావు నాయకత్వంలో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నామన్నారు.

నీలం మధు విజయానికి కృషి

నవ తెలంగాణ-గజ్వేల్



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు విజయానికి కృషి చేస్తామని గజ్వేల్ యువజన కాంగ్రెస్ నాయకులు సొక్కం సురేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పార్టీ సీనియర్లు అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తున్నారన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి లక్ష మెజార్టీ ఖాయం

మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్

నవతెలంగాణ-గజ్వేల్



మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు లక్ష మెజార్టీ ఖాయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారినట్లు ఆయన చెప్పారు. బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మెదక్ ప్రాంతానికి మోడీ చేసిందేమీ లేదన్నారు. గత ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పేదల పెన్నిదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామ్‌రెడ్డి ప్రాజెక్టుల పేరిట పేదల భూములను లాక్కున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు.

బీజేపీలో చేరిన గౌడ కులస్తులు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామానికి చెందిన పలువురు గౌడ కులస్తులు బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో బీజేపీలో చేరినట్టు బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు శుక్రవారం తెలిపారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో గౌడ కులస్తులకు బండి సంజయ్ కండువాలు కప్పి ఆహ్వానించారని రాజు తెలిపారు.ఎన్నికల అనంతరం గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి నిధులు అందజేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చినట్టు గౌడ కులస్తులు తెలిపారు.

త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి
- శశిధర్, గోద్దు బర్ల భాస్కర్

నవతెలంగాణ-మద్దూరు



త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, గోద్దు బర్ల భాస్కర్‌లు కోరారు. దూల్మిట్ట మండలం బెక్కల్ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తూ త్యాగాల చరిత్ర గలిగిన సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓట్లు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కులాల పేర, మతాలపేరా ఓట్లు అడుగుతూ ప్రజలను చీల్చే కుట్రలకు పాల్పడుతున్న పార్టీలను చిత్తుగా ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, గోద్దు బర్ల భాస్కర్‌లు అన్నారు. భారతదేశానికి తలమానికంగా ఉన్న రాజ్యాంగాన్ని తొలగించాలని రిజర్వేషన్లు తీసివేయాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. అనేక సందర్భాల్లో కేంద్ర మంత్రులు బహిరంగంగా రాజ్యాంగాన్ని తొలగిస్తాం, రిజర్వేషన్లు తొలగిస్తామని ప్రకటనలు చేయడాన్ని ప్రజలు గమనించాలన్నారు. అలాంటివారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అమలు గాని హామీలు ఇచ్చి ఎన్నికల్లో లబ్ది పొంది అధికారంలోకి వచ్చిన పార్టీలు వాగ్దానాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. లేని పక్షంలో వారి నిజస్వరూపం బయటపడే రోజు వస్తుందన్నారు. ఎన్నికలలో కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి పదవులను పొంది పదవులచే కాంట్రాక్టుల ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించుకోవడానికి రాజకీయాలను వ్యాపారాలుగా మలుచుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అలాంటి వాటిని నిశితంగా ప్రజలు గమనించాలని కోరారు. పేదలకు నేటికీ సరియైన ఇండ్లు లేవని, రోడ్లు లేవని అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులు ప్రజలు తెలిపారన్నారు. పేద ప్రజల పక్షాన పోరాడి గత 30 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలలో ఉంటూ చురుకైన పాత్ర పోషిస్తున్న మహమ్మద్ జహంగీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులు వామపక్షాలు ఐక్యంగా కలిసి ముందుకు పోయినప్పుడే ప్రజల సమస్యల పరిష్కారం జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, తిప్పారావు శ్రీనివాస్, పోతురెడ్డి రాజు, చొప్పరి కనకయ్య, మల్లం మొగిలి, తీగుళ్ల కనకయ్య, మల్లం రమేష్, రామచంద్ర, ఎర్ర రవి, చొప్పరి రవి, రాజలింగం తదితర లు పాల్గొన్నారు.

లోహిత్ సాయి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

లోహిత్ సాయి ఆస్పత్రి చైర్మన్, వైద్యులు ఏ.భాస్కర్

నవ తెలంగాణ-సిద్దిపేట



లోహిత్ సాయి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసినట్లు ఆస్పత్రి చైర్మన్, వైద్యులు ఏ.భాస్కంలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తొగుట మండలం పల్లెపహాడ్‌కు చెందిన రహమాన్ అనే (50 సంవత్సరాలు) వ్యక్తికి కడుపులోని జీర్ణాశయంలో కంతి క్యాన్సర్ ఏర్పడడంతో అరుదైన శాస్త్ర చికిత్స చేసి ఆ కంతి క్యాన్సర్‌ని తొలగించినట్లు వారు తెలిపారు. కడుపులో కంతి క్యాన్సర్ ఏర్పడిన ఆ నిరుపేద చికిత్స కోసం హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళితే లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలిపారన్నారు. దీంతో తమ ఆసుపత్రికి వచ్చి సంప్రదించారని తెలిపారు. ఈ సమస్యను గుర్తించి అతి తక్కువ ఖర్చుతో అరుదైన శస్త్ర చికిత్సను చేసి ఈ కంతి క్యాన్సర్‌ను తొలగించడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా వాసులకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్యాన్ని తమ ఆసుపత్రిలో అందిస్తున్నామన్నారు.

ప్రజా సంక్షేమాన్ని కాపాడే కాల భైరవులు కేసీఆర్, హరీశ్ రావు

నవతెలంగాణ-నంగునూరు



ప్రజా సంక్షేమాన్ని కాపాడే కాల భైరవులు కేసీఆర్, హరీశ్ రావులని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్‌లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట ఎన్నికల జన జాతర సభలో మాజీ సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్ రావుపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సిద్దిపేట ప్రజల మనోభావాలనే అవమానిస్తున్నారన్నారు. సిద్దిపేట పౌరుషం గురించి కేసీఆర్, హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో చూపించారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట ప్రజలు తెగువ చూపిస్తారన్నారు. సిద్దిపేట ప్రజలు నీకు బానిసలుగా కనిపిస్తున్నారా స్వేచ్ఛగా బ్రతకడమే బానిసత్వం అవుతుందా అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా పత్రంతో గన్ పార్కు వద్దకు రానోడివి మీకు హరీశ్ రావు రాజీనామా గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. మంత్రి పదవి తో పాటు రెండు సార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన హరీషన్న మరోసారి ప్రజల కోసం రాజీనామా చేయడానికి సిద్ధమేనని ప్రకటించారు. ఈ సమావేశం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి,సొసైటి చైర్మన్ కోల రమేశ్ గౌడ్, నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకట్ రెడ్డి, చెలికాని మల్లేశం,ఎస్.కె.ఆనందం,వుల్లి మల్లయ్య, నర్సింగరావు తదితరులు హాజరైనారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం











నవతెలంగాణ-సిద్దిపేట

బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం కోసం 5వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అనగోని వినోద్ గౌడ్ మాట్లాడుతూ ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు రెండు ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు.

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో శుక్రవారం రెండవ వార్డ్ కౌన్సిలర్ బోజు రామాదేవి రవీందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి, వాల సుప్రజ, పెరిక భాగ్యరెడ్డి, బొజ్జ హరీష్, మొగిలి, పాక రాజేష్ , కోహెడ రేఖ, ఎర్రవల్లి మమత, రక్షిత, రవళి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కృషితో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సభ్యులు వసీంఖాన్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం భూంపల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వెంకట్రామిరెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటేయలని నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి మోసపోయామన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పార్లమెంట్‌లో గెలిస్తే 100 కోట్లతో పేద విద్యార్థులకు ట్రస్ట్ ఏర్పాటు చేస్తారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోయ శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, మాజీ ఎంపిటిసి ఉల్లెంగ్గల నరేష్, పాపని, సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, వార్డు సభ్యులు దోమకొండ నర్సింహులు, ఎరుమని స్వామి భుత్ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి నందాల తదితరులు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డి బంధువుల ప్రచారం

కాంగ్రెస్, బిజెపి వైఫల్యాలే బీఆర్ఎస్ మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయానికి నాంది అవుతాయని ఆయన బంధువులు అన్నారు. మండల కేంద్రంలో వెంకటరాంరెడ్డికి మద్దతుగా ఆయన బంధువులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వెంకటరాంరెడ్డి బంధువులు రాధారెడ్డి, స్వాతి, శృతి, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు రాజ మహేందర్ రెడ్డి, సుధీర్, రాములు, మల్లేశం గౌడ్ ,శ్రీనివాస్, బైరయ్య రాధాకృష్ణ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్,పార్టీలను ప్రజలు చిత్తుగా ఓడించాలని మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కార్నర్ మీటింగ్ రోడ్ షోలో. ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, జనగామ డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్.బిజెపి.పాలనలో పేద ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బొంద పెట్టారని.అదేవిధంగా పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బొంద పెట్టడం ఖాయమని ఆయన తెలిపారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అడ్డా అని.రెండుసార్లు ఎంపీగా భువనగిరి నియోజకవర్గం ప్రజలు తమ కుటుంబాన్ని గెలిపించారని ఆయన తెలిపారు. ఎంపీగా నన్ను గెలిపించడంతో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం కొట్లాడాలని ఆయన తెలిపారు. తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టడంలో కీలకపాత్ర పోషించినట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్లో తెలంగాణ బిల్లు పెట్టేటప్పుడు కేసీఆర పార్లమెంటులో లేడని ఆయన తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఎంపీగా గెలిపిస్తే నెల రోజుల్లో చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి మండల అధ్యక్షులు మేక మల్లేశం,కోల సాయిలు,కొమ్ము రవి,మహదేవుని శ్రీనివాస్, రేబర్తి పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సీఎం దిగజారి మాట్లాడుతున్నాడు

మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్

నవ తెలంగాణ - సిద్దిపేట



సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట కార్నర్ మీటింగ్ లో కెసిఆర్, హరీష్ రావులపై దిగజారి మాట్లాడాడని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం హరీశ్‌రావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత గాంధీభవన్ లో, సచివాలయంలో కాంగ్రెస్ నాయకుల మధ్యనే గొడవలు జరుగుతాయని, గల్లాలు పట్టుకుంటారని లేకుంటే తన పేరు మార్చుకుంటానని అన్నారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజ నర్సు, మాజీ సూడ చైర్మన్ రవీందర్ రెడ్డి, పాల సాయిరాం మాట్లాడుతూ సిద్దిపేటలో ఓట్లు పడవని సీఎం తన మీటింగ్ లో చెప్పాడని అన్నారు. నీలం మధుకు లక్ష ఓట్లు పడితే అదే గొప్ప అన్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, రాష్ట్ర ఏర్పాటుతోనే ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. ప్రచారానికి వెళుతుంటే కాంగ్రెస్ పైన ఎంత వ్యతిరేకత ఉందో ప్రజల నుండి తెలుస్తుందని అన్నారు. కెసిఆర్, హరీష్ రావు పై అవాకులు చెవాకులు మాట్లాడితే ప్రజలు నమ్మరని, నీకు బుద్ధి చెబుతారని అన్నారు. సిద్దిపేట ప్రజలు హరీశ్ రావు కు అండగా ఉండడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు నరేందర్ రెడ్డి, మహేష్, రవితేజ పాల్గొన్నారు.

గజ్వేల్ క్రైస్తవ మైనారిటీ కన్వీనర్‌గా జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ క్రైస్తవ మైనారిటీ కన్వీనర్‌గా మర్కుక్ గ్రామానికి చెందిన మొర్సు జైపాల్ రెడ్డి నియామకమయ్యారు. డిసిసి జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, ర్యాకం యాదగిరి,నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, గుండా శంకర్ గుప్తా, బాబు, పత్తి నర్సింలు యాదవ్, వనం అంజనేయులు యాదవ్ తదితరులున్నారు.

పేదలను ఆదుకుంటాం

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



పేదలను ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తూప్రాన్ మున్సిపల్ చెందిన నితీష్ ఇటీవల అనారోగ్యంతో ఇబ్బందులు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని మున్సిపల్ చెందిన కౌన్సిల్ సభ్యులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహకారాన్ని అందించినట్లు ఆయన చెప్పారు. పార్టీలకు అతీతంగా పేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులు ఈ పథకాన్ని ఎంతో ప్రోత్సహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్, నవీన్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

నవతెలంగాణ-గజ్వేల్



గత ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి దోహదపడతాయని మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కులో భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ తెలిపారు. పది సంవత్సరాలపాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం ఖాయమన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

తల్లిని చంపిన కొడుకు అరెస్టు



నవతెలంగాణ-మర్కుక్

కుటుంబ సమస్యల విషయంలో గొడవపడి ఆవేశానికి లోనై తల్లిని కొడుకు చంపిన సంఘటన మండల పరిధిలోని పాములపర్తిలో చోటుచేసుకుంది. ఆ తర్వాత ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి కథనం ప్రకారం.. గత నెల ఏప్రిల్ 27న రాత్రి పాములపర్తి గ్రామానికి పెద్దబోయిన నర్సింలు అనే వ్యక్తి తన తల్లి పెద్ద బోయిన భారతమ్మ, తన భార్య శిరీష కుటుంబ సమస్యల విషయంలో మాట మాట పెరగగా, తల్లిని ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ చేయి పట్టి లాగాడు. గట్టిగా తోసి వేయడంతో ఆమె పక్కనే ఉన్న బండ రాయికి తల తగిలి రక్తస్రావమైంది. ఆమెను అదే రోజు రాత్రి ఆసుపత్రికి తీసుకెళ్లగా, తెల్లవారి గాంధీ హాస్పిటల్లో చేర్పించారు. చికిత్స పొందుతూ ఏప్రిల్ 29న మృతిచెందింది. దీనిపై మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేసి , కేసు పరిశోధన ప్రారంభించి శుక్రవారం నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని,.సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి తెలిపారు.

సొంత గూటికి చేరిన శేరి సురేందర్ రెడ్డి



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన శేరి సురేందర్ రెడ్డి గురువారం జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా కొంతకాలం పనిచేశాడు. తెలంగాణ ఉద్యమంతో దినదినం కాంగ్రెస్ పార్టీ తగ్గి తెలంగాణ రాష్ట్ర సమితి ఎదుగుదలతో కొంతకాలం పాటు ఇంటి వద్ద ఉన్న సురేందర్ రెడ్డి చివరకు బీఆర్ఎస్ పార్టీ లో చేరాడు. మరల కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే పాత రోజులను నెమరు వేసుకుంటూ శేరి సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నంగునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెంచేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు.

వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం

- రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



నవ తెలంగాణ -కొండపాక

బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం అని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం కుకునూరు పల్లి మండలం పరిధిలోని తిప్పారం గ్రామంలో ఆయనకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రాంరెడ్డి ప్రజల సమస్యల తెలిసిన వ్యక్తి అని,కెసిఆర్ హరీష్ రావు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవ కోసం ముందుకు వస్తున్న ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకుల భద్రప్ప, బచ్చలి మైపాల్, కిరణ్ కుమార్ చారి ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు విరుపాక్ష రమేష్ రెడ్డి ,గ్రామ కమిటీ అధ్యక్షులు కోరచరణ్, కర్నాకర్ ముదిరాజ్ ,కష్ట గౌడ్ , నాయకులు ఇరుసాల కర్నాకర్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కనకయ్య ఉప సర్పంచ్ కనకరాజు ప్రదీప్ యాదవ్ సంతోష్ గుప్తా కనకయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం

- వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి : వేల్పుల

నవతెలంగాణ-తొగుట



పార్లమెంట్ ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీటీసీ వేల్పుల స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం మెదక్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా వేల్పుల స్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనం తరం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్య క్షుడు నందరం వెంకటేష్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. కలిముద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నందారం నరేందర్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు కేబి. భాస్కర్, ఎల్ల గౌడ్, కనికి ప్రవీణ్, మనే బాలరాజ్, మన్నె రాజారాం, ఎండి షరీఫ్, ఎండి అన్వర్, వార్డ్ సభ్యులు గౌస్, ఎండి సల్మాన్, ఎండి హుస్సేన్, పుల్ల మహేష్, భీమ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన మానుకోవాలి

- ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భూంపల్లి భీమ్రావు



నవతెలంగాణ-మిరు దొడ్డి

రాజ్యాంగాన్ని మార్చాలనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న పన్నాగాన్ని ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ బొంపల్లి భీమ్రావు ఖండించారు. ఆ ఆలోచనను మార్చుకోవాలని కోరారు. రాజ్యాంగాన్ని మారిస్తే ఊరుకునే పరిస్థితి లేదని, దీనిపై బహుజనులంతా మేల్కోవాలని అన్నారు. ఇంత జరుగుతున్నా సమాజం మేల్కోకపోతే నష్టపోతామన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల అనిల్ చౌదర్పల్లి శ్రీనివాస్ కాసుల రాజు సుంచు రాజులు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీపీ చిందం సబిత రవీందర్, నార్సింగి జడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వెంకట్ రామ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశం గౌడ్, ఎండీ ఫరీద్. మన్నె గణేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పతి గెలుపు కోసం సతి ప్రచారం



నవతెలంగాణ-మెదక్

పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా తన భర్తను గెలిపించుకోవాలనే సంకల్పంతో అభ్యర్థి సతీమణి పతి గెలుపుకోసం ప్రచారం చేశారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని సాయినగర్, వెంకట్రావు నగర్ కాలనీల్లో మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేతలు ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు సతీమణి మంజుల ప్రచారంలో పాల్గొని ఇంటింటికీ తిరిగారు. మెదక్ పట్టణంలోని ఓ దుకాణంలో బట్టలు ఐరన్ చేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఈ ప్రచారంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు బెండే వీణ, సంగీత, ప్రవళిక, నాగరాజు, రాజు తదితరులు ఉన్నారు.

అబద్ధాల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఆరు గ్యారంటీలను అమలుచేయడంలో విఫలం
జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

అబద్ధాల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలు గడుస్తున్నా 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం కు మద్దతుగా శుక్రవారం చేర్యాల మండల పరిధిలోని వేచరేణి,కడవేరుగు, పోతిరెడ్డిపల్లి,పెద్దరాజుపేట,నాగపురి,శభాష్ గూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ కు ఓటువేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఆయా గ్రామాల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లలో రైతులకు పెట్టుబడి,భరోసా అందించడంలో, 18నుండి 57 సంవత్సరాల మహిళలకు 2500రూపాయలు, కల్యాణ లక్ష్మీ ద్వారా లక్షరూపాయలతో పాటు తులం బంగారం ,పెన్షన్ల 4వేలు,సాగు,తాగునీరు, అంతరాయం లేకుండావిద్యుత్ సరఫరా, చదువుకున్న యువతులకు స్కూటీలు,నిరుద్యోగ భృతి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ 33 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్, పరీక్షలు నిర్వహిస్తే నియమాకాలు కాంగ్రెస్ వారే ఇచ్చినట్టు అబద్ధాలు చెబుతున్నారన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పై పరుషపదజాలం మాట్లాడడంతో 48గంటల పాటు ఎన్నికల ప్రచారం చేయొద్దని ఎలెక్షన్ కమిషన్ ఆదేశాలు జారీచేసింది కానీ సీఎం రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్ ను పేగులు మెడల వేసుకుంట,గుడ్లు పీకి గోళీలు ఆడుకుంటామని అంటే ఎలక్షన్ కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కాంగ్రెస్, బిజెపి కి కొమ్ముకాస్తున్నాయని అన్నారు. బీజేపీ మాత్రం రాముని పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. రాముడిని పూర్వం నుండి మన దైవంగా కొలుస్తున్నామని తెలిపారు. చేర్యాల,జనగామ ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పడం జరిగిందని, అలాగే పార్లమెంట్ లో ఈ ప్రాంత సమస్యలపై మాట్లాడాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి కి ఓటు వేసి పార్లమెంట్ కు పంపించాలని ప్రజలను పల్లా రాజేశ్వర్ రెడ్డి అభ్యర్థించారు.ప్రచారంలో చేర్యాల ఎంపీపీ కరుణాకర్,చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షుడు గూడూరు బాలరాజు,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, పలువురు ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు,నాయకులు పటోళ్ల విజయేందర్,కోతి దాసు, ముస్త్యాల బాల నర్సయ్య, జింకల పర్వతాలు,గదరాజు చందు,మంగోలు చంటి తదితరులు పాల్గొన్నారు.



పోరాట ఫలితంగానే. రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు

- ఇచ్చిన మాటకు కట్టుబడిన సీఎం రేవంత్ రెడ్డి
- నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా నిలవాలి
- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత

నవతెలంగాణ- గజ్వేల్

ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ చైర్మన్ కాల్వ సుజాత తెలిపారు. శుక్రవారం గజ్వేల్ లో నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ల చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, మడుపు భూంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ లతో కలిసి ఆమె మాట్లాడారు. గతంలో ఆర్యవైశ్యులు శ్రీమంతులు కాగా, ప్రస్తుతం 80 శాతం మంది ఆర్యవైశ్యులు పేదరికాన్ని అనుభవిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చి విస్మరించడంతో ఆగ్రహించిన ఆర్యవైశ్యులు రాష్ట్ర వ్యాప్తంగా ఓటుతో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పినట్లు తెలిపారు అవినీతి, అక్రమాలతో కెసిఆర్ కుటుంబ సభ్యులు ఆగర్భ శ్రీమంతులు కాగా, మధ్యతరగతి ప్రజలు, పేదలు మరింత పేదరికంలో కూరుకుపోయినట్లు చెప్పారు. 11 ఏళ్ల పోరాటం ఫలితంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కాగా, పట్టుబట్టి మేనిఫెస్టోలో ప్రకటింపజేసి అధికారం చేపట్టిన వెంటనే అమలు చేసినట్లు గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంతో పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి మార్గం ఏర్పడగా, అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలనే లక్ష్యంతో 36 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దక్కించుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అభద్రతా భావం ఉండేదని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఆర్యవైశ్యులు బయట చెప్పరని, న్యాయంగా వ్యాపారం చేసుకుంటూ ముందుకు వెళ్తారని చెప్పారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు అత్తెల్లి లక్ష్మయ్య గుప్త, కాచం నవీన్ గుప్త, సిద్ధి బిక్షపతి గుప్త, సత్యనారాయణ గుప్త, మల్యాల భద్రయ్య గుప్త, తోట బిక్షపతి గుప్త, సూర అంజనేయులు గుప్త, వెంకటయ్య గుప్త, హరినాథ్ గుప్త, రంగయ్య గుప్త, బాలేశ్ గుప్త, ఎర్రం శ్రీనివాస్ గుప్త, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, నవీన్ గుప్త, ఉమేష్ గుప్త, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మోడీ వస్తే..ప్రజాస్వామ్యం సమాప్తమే

- దళిత సమ్మేళనంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- ఎంత కొత్త కారైనా కొన్నెండ్లకు తుప్పుపట్టి షెడ్డుకు పోవాల్సిందేనని స్పష్టం..



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్రంలో మోడీ ప్రభుత్వం మళ్లీ వస్తే..దేశంలో ప్రజాస్వామ్యం సమాప్తమేనని..డాక్టర్ బీఆర్ అంబేద్కరుడు అందించిన రాజ్యాంగం,ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్ యందు ఏర్పాటుచేసిన దళిత ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత సామాజిక వర్గాలపై అవలంభిస్తున్న విధానాలపై మండిపడ్డారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన అనంతరం రిజర్వేషన్లను రద్దు చేస్తానని మోడీ ప్రకటిస్తే నకిలీ విడియో అంటూ అమిత్ షా మాట్లాడుతున్నాడని ఇద్దరిలో దళిత సామాజిక వర్గాల ప్రజలు ఎవరి మాటలు నమ్మాలో తెలియని అనిచ్ఛితి నెలకొందన్నారు.రిజర్వేషన్ల రద్దు అంశం అవాస్తవమని మోడీ స్పష్టత ఇవ్వరెందుకని ప్రశ్నించారు.ప్రభుత్వ రంగాలను ప్రయివేట్ పరం చేసి ప్రభుత్వోద్యోగాలను చెరిపివేశారని..ప్రశ్నిస్తే ఎన్ఐఏ కేసులు పెట్టి జైలులో పెడుతున్నారని అన్నారు. రిజర్వేషన్లు దళిత సామాజిక వర్గాలకు ప్రధానమైన రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందన్నారు.దళిత బందులో లబ్ధిదారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన ఎంత కొత్త కారు అయిన కొన్నెండ్లకు ఎనాటికైనా తుప్పుపట్టి షెడ్డుకు పోవాల్సిందేనని స్పష్టం చేశారు.మనమందరం హిందువులమేనని..ఇప్పుడు బీజేపీ కొత్తగా రాముడితో రాజకీయం చేస్తోందని మనము రాముడిని మొక్కుదాం..బీజేపీని పాతళానికి తొక్కుదామన్నారు.దళితులందరూ తమ రిజర్వేషన్లను కాపాడాల్సిన ఆవశ్యకత అనన్యమైందని..దేవుడి సమానులూ అంబేద్కరుడని..జైబీమ్ నినాదం ఎత్తుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవహడానికి దళిత సామాజిక వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మండల కేంద్రంలోని పలువురు బీఆర్ఎస్ యువజన నాయకులు జేరిపోతుల మధు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే కల్లంపల్లి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల,అయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,దళిత సామాజిక వర్గాల ప్రజలు హజరయ్యారు.

వెలిచాలను ఆదరించి..ఆశీర్వదించండి

- గుండారంలో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును కుటుంబ సభ్యుడిగా ఆదరించి..ఎంపీగా ఎన్నికవ్వడానికి ప్రజలు ఆశీర్వదించాలని మండల కాంగ్రెస్ నాయకులు ఓట్లు అభ్యర్థించారు.శుక్రవారం మండల పరిధిలోని గుండారం గ్రామంలో ఉపాధి హమీ కూలీలకు కాంగ్రెస్ నాయకులు మజ్జిగ పంపిణీ చేసి వెలిచాల రాజేందర్ రావును ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,గుండారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

యాదవ నాయకులు కాంగ్రెస్ లో చేరిక ..

మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం జిల్లా యువజన నాయకుడు ఇస్కిల్ల సాగర్ తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,అక్కరవేణి పోచయ్య,తిప్పారపు మల్లేశం,రొడ్డ మల్లేశం,జెల్లా ప్రభాకర్,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,నర్సయ్య,ఐలయ్య,రాజు పాల్గొన్నారు.

స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులో ప్రతిభ చాటిన అమ్మాయిలు

నవతెలంగాణ-గజ్వేల్



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ జిజ్ఞాస పోటీల్లో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల గజ్వేల్ హబ్ లో గల అమ్మాయిలు సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపల్ పి.వి ఉమాశశి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో 2024 గాను ఫిజిక్స్ విభాగంలో డాటా ట్రాన్స్ మిషన్ యూజింగ్ లై- ఫై, అనే అంశంలో డాక్టర్ పి. సౌజన్య పర్యవేక్షణలో సాత్విక ,మానస, పూజ, నమిత ,పావని ,సారక్క (ఎంపీసీ ఫైనల్ ఇయర్) విద్యార్థినులు ప్రథమ బహుమతి గెలుపొందారు. అలాగే తెలుగు విభాగంలో తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఆట- పాట అనే అంశంపై డాక్టర్ అనిత పర్యవేక్షణలో నీరజ, స్రవంతి, నవ్య, కావ్య, అనూష రాష్ట్రస్థాయి తతీయ బహుమతిని గెలుపొందారు. రాజ్ భవన్ రోడ్డులోని సంస్కృతి భవన్ లో శ్రీ కమిషనర్ బుర్ర వెంకటేశం ఐఏఎస్ చేతుల మీదుగా ఫిజిక్స్ విభాగం వారికి 30 వేల రూపాయల నగదు పురస్కారము, తెలుగు విభాగం వారికి 12 వేల నగదు పురస్కారము, సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాలకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థినులను ప్రిన్సిపల్ పివి ఉమా శశి అభినందించారు.

బిజెపి ,కాంగ్రెస్ చీకటి ఒప్పందాలు



- బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్

నవతెలంగాణ -గజ్వేల్

కాంగ్రెస్, బిజెపి పార్టీలు చీకటి ఒప్పందాన్ని కుదురుచుకున్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంటు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కి మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీలు నాయకుల ముందు తిట్టుకుంటున్నారని రాష్ట్రంలో మాత్రం దోస్తీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధితోనే తెలంగాణలో పార్లమెంట్ స్థానాలను గెలుపొందుతామన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం భద్రంగా ఉంటుందని బిజెపి ,కాంగ్రెస్ తో సాధ్యం కాదన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మల్లేశం, ఫ్యాక్స్ చైర్మన్ వెంకటేశం గౌడ్, వైస్ ఎంపీపీ కష్ణ గౌడ్, నాయకులు దయాకర్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, బొల్లారం ఎల్లయ్య, జ్యోతి స్వామి, రమేష్ గౌడ్, అశోక్ రావు, నర్సింలు, భాస్కర్, యాదగిరి, శివకుమార్, మనోహర్, పంగ మోహన్ తదితరులు ఉన్నారు.

గజ్వేల్ అభివృద్ధి పనులను సిద్దిపేటకు తరలించలేదా?



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గానికి మంజూరైన అభివృద్ధి పనులను సిద్దిపేటకు తరలించుకుపోయినట్టు గజ్వేల్ పట్టణ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కృపానందం అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్‌కు మంజూరైన జిల్లా కోర్టు, జిల్లా కేంద్రము గజ్వేల్‌ను చేస్తానన్నా అడ్డుకున్నారన్నారు. గజ్వేల్ అభివృద్ధి జరగకుండా అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. రంగనాయక సాగర్ డిజైనింగ్ మార్చి ప్రజలకు ఇబ్బంది పెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని ఆయన చెప్పారు.

వెంకట్రామిరెడ్డి నీ భారీ మెజారిటీతో గెలుపించాలి



నవతెలంగాణ -నంగునూరు

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు బెల్లె రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం నంగునూరు మండలం లోని ఖానాపూర్, మగ్దుంపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సల్మెడ కనకయ్య, మెట్ల శంకర్, ముత్యాల కనకయ్య, భోగి రామచంద్రం ఆరెపల్లి రాజయ్య, దేవులపల్లి కనకయ్య, వెల్కటూర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చేర్యాల



ఏఐవైఎఫ్ 65 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణంలోని సంఘం కార్యాలయం ఎదుట జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏఐవై ఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్ మాట్లాడుతూ సంఘం ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేసి హక్కులని సాధించడం జరిగిందని తెలిపారు. యువతను విస్మరించి మతోన్మాదం పేరుతో పాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ శ్రమ దోపిడీ చేస్తోందన్నారు. ఇప్పటికైనా యువత మేలుకొని పోరాటాలు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, భీమనపల్లి వరలక్ష్మి, ఏఐవైఎఫ్ మండల నాయకులు తవుసుపల్లి భిక్షపతి, గడ్డి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రతను గుర్తించి ఇబ్బందులు లేకుండా చూడాలి

- సిద్దిపేట డి ఆర్ డి ఓ అడిషనల్ పీడీ బాలకృష్ణ

నవతెలంగాణ-మర్కుక్



ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతంలోని ఉపాధి హామీ కూలీలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్ సిద్దిపేట జిల్లా అడిషనల్ డిఆర్డిఓ పిడి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మర్కుక్ ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి హామీ కూలీలకు పనిచేసే ప్రాంతాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడకు టెంట్లు, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జలుద్దీన్ , ఎంపీవో రాజలింగం, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్ పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ ప్రాంగణంలో అఖిల భారత యువజన సమైక్య 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కార్యదర్శి కందుకూరి అంతయ్య చేతులమీదుగా ఏఐవైఎఫ్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువకులు విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు. మతోన్మాదానికి కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా పనిచేయాలన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే దేశానికి పెనుప్రమాదంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి, నాయకులు సుంకె సారయ్య, చిట్యాల శేఖర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.